# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# తెలంగాణ రాష్ట్ర కమిటీ

## జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు గ్రామ గ్రామాన అమరుల సంస్మరణ వారంగా పాటించండి!

## అమరుల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణలో మావోయిస్టు పార్టీని కంటికి రెప్పల కాపాడుకోండి!!

## ప్రజా యుద్ధాన్ని దేశవ్యాప్తంగా విస్తరింప చేస్తూ శత్రువు వ్యూహాత్మక సమాధాన్ దాడిని ఓడించండి!!!

**ప్రియమైన ప్రజలారా!**

జూలై 28న ప్రతియేట దేశవ్యాప్తంగా అమరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్న విషయం మనందరికి తెలిసిందే. భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి అంతిమంగా సోషలిజం-కమ్యూనిజం స్థాపించే లక్ష్యంతో మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతం వెలుగులో భారత విప్లవ రథసారథులు, మన పార్టీ సంస్థాపకులు కా॥ చారుమజుందార్, కా॥ కన్హయ్ చటర్జీలు చూపిన దీర్ఘకాల ప్రజాయుద్ధ మార్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రయాణిస్తుంది. భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం నిజమైన విప్లవ కారులు, విప్లవ ప్రజానీకం సాయుధ పోరాటంలో ఏకం అవుతున్నారు దీర్ఘకాల ప్రజాయుద్ధంలో క్రియాశీలంగా పాల్గొని వేలాది మంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు.

ఈ సంవత్సర కాలంలో అంటే 2019 జూలై 28 నుండి 2020 జూలై 28 వరకు దేశవ్యాప్తంగా ఎన్‌కౌంటర్లలో, బూటకపు ఎన్‌కౌంటర్లలో పిఎల్‌జీఎ నిర్వహించిన విరోచిత దాడుల్లో, అనారోగ్యలతో, ప్రమాదాలల్లో దాదాపుగా 110 మందికి పైగా అమరులయ్యారు. ఇందులో వివిధ స్థాయికి చెందిన పార్టీ నాయకత్వం పిఎల్‌జీఎ సభ్యులు, మిలీషియా, ప్రజా సంఘాలు, సాధారణ ప్రజల వరకు వున్నారు. వీరి మరణాలు విప్లవోద్యమానికి ప్రజలకు తీరని నష్టాన్ని కలిగించాయి.

కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ రావుల శ్రీనివాస్ అలియాస్ రామన్నది తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా బెక్కల్ గ్రామవాసి. విద్యార్థి దశలో రాడికల్ విదార్థి సంఘంలో పని చేస్తూ విప్లవోద్యమంలో చేరాడు. 36 సంవత్సరాల సుదీర్ఘ విప్లవ జీవితం అనంతరం గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. పశ్చిమ కనుమల ఎస్‌జెడ్‌సి సభ్యుడు కామ్రేడ్ మణివాసగం తమిళనాడుకు చెందినవారు. ప్రభుత్వ స్కూల్ టీచర్‌గా పని చేస్తూ 1980లో విప్లవోద్యమంలోకి వచ్చాడు. ఎఐడిఎంకె ప్రభుత్వ ఎస్‌టిఎఫ్ బలగాల కాల్పుల్లో అమరుడయ్యాడు. కామ్రేడ్ సృజన ఆర్‌సి మెంబర్ మహారాష్ట్ర గడిచిరోలి జిల్లాకు చెందినవారు. 33 సంవత్సరాల క్రితం విప్లవోద్యమంలో చేరిన తొలితరం విప్లవ కారిణి. 2020 మేలో పోలీసులతో జరిగిన ఎదురు కాల్పుల్లో హెూరాహెూరిగా పోరాడుతూ వీర మరణం పొందింది. కా॥ కోటె అభిలాష్ ఏరియా కమిటీ సభ్యుడు. తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం ప్రాజెక్ట్ నగర్ వాసి. విద్యార్థి దశలో రాడికల్ విద్యార్థి సంఘంలో పని చేస్తూ 2005లో పూర్తి కాలం విప్లవ కారునిగా చేరాడు. తండ్రి కామ్రేడ్ కోటె హన్మన్న బాటలో నడిచాడు. 2020 జూలై 3వ తేదీన సీ60 పోలీసులు జరిపిన కాల్పుల్లో అమరత్వం చెందాడు. కొరుకోడుపాడుకు చెందిన మిలీషియా కామ్రేడ్ శ్రీను, ములుగు జిల్లా ఎడ్లబోడు గ్రామస్తుడు కామ్రేడ్ కత్తెరపల్లి ఐలన్న రైతు సంఘంలో పని చేస్తూ అనారోగ్యంతో మరణించారు. కా॥ జి అంపయ్య టీచర్ గత నాలుగు దశాబ్దాల పైగా పాలమూరు జిల్లాలో ప్రతి ఉద్యమాలన్నింటికి నాయకుడిగా కార్యకర్తగా వేలాది మందికి తలలో నాలుకల ఉన్న అంపయ్య సారు గుండె చికిత్స తర్వాత 22/జనవరి2020 నాడు మరణించాడు. అసువులు బాసినా వివిధ స్థాయిల నాయకత్వం నుండి సాధారణ ప్రజల వరకు ఎందరెందరో త్యాగ ధనులు వున్నారు. వీరంతా మనకోసం స్వచ్ఛందంగా కుటుంబాలను ఆస్తిపాస్తులను వదులుకొని నిస్వార్థంగా కృషి చేసిన వాళ్ళే. వీరికి మనమంతా రుణపడే వున్నాం. కనుక అమరుల త్యాగాలు వృధా కాదని శపథం చేద్దాం.

అమరులు అందించిన అమూల్యమైన విజయాల స్ఫూర్తితో, విప్లవోత్సాహంతో కార్మికులు, రైతులు, విద్యార్థులు మేధావులు మరియు పీడిత ప్రజలంతా 2020 జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు గ్రామ గ్రామాన అమర వీరుల సంస్మరణ వారంగా పాటించండి. అమరుల స్మృతులను స్మరించుకుంటూ వారి త్యాగాలను ఎత్తిపట్టండి.

దేశంలో మోదీ- అమిత్‌షా ముఠా నాయకత్వంలో ఎన్‌డిఎ-2 పాలన మరింత నిరంకుశంగా మారింది. అది నయా భారత్, సభ్‌కాసాథ్-సభ్‌కా వికాస్-సభ్‌కా విశ్వాస్ అనే మాయమాటలు చెపుతూ పీడిత వర్గాలయిన కార్మిక, కర్షక, పెటి బూర్జువా, జాతీయ బూర్జువా, వర్గాలకు వ్యతిరేకంగా పీడిత జాతులయిన కశ్మీర్, ఈశాన్య జాతులకు వ్యతిరేకంగా వివిధ నిరంకుశ పూరిత, ప్రతిఘాతుక విధానాలను, చట్టాలను తీసుకొచ్చింది.

ప్రభుత్వ సంస్థలన్నింటిని హిందుత్వ ఫాసిస్టులు కబళించారు. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ లను రద్దు చేశారు. భారత సైన్య దళాలపై నిరంకుశ అధికారులతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడీఎస్)ను నియమించారు. బాబ్రీమసీద్-రామజన్మభూమి కేసులో సుప్రీకోర్టు హిందుత్వ ఫాసిజానికి తలవంచింది. త్రిబుల్ తలాఖ్ చట్టం, నిరంకుశ సిఏఏ చట్టాన్ని తెచ్చారు. ఎన్‌పిఆర్ ద్వారా ఎన్ఆర్‌సికి ప్రతిపాదనను ఏర్పర్చుకునే కుటిల ప్రయత్నాలు చేశారు.

2020-21 బడ్జెట్‌లో మోదీ ప్రభుత్వం సరళీకరణ విధానాలను మరింత వేగవంతం చేసి విదేశీ బహుళ జాతి కార్పోరేట్ కంపెనీలకు వారి దళారీలకు భారీ ప్రయోజనాలను చేకూర్చింది. రైతులకు కృషి సమ్మాన్ యోజన, పేద రైతులకు, చిన్న వ్యాపారులకు పెన్షన్ ప్యాకేజీలు కేవలం కంటి తుడుపు చర్యలు మాత్రమే.

తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు చేపట్టి మరింత నియంతృత్వంగా మారింది. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. హరితహారం పేరుతో రైతుల సొంత భూముల నుండి గెంటివేస్తున్నారు. ఖనిజ సంపదను అడవులను బడా కార్పోరేట్ సంస్థలకు అమ్మివేస్తూ ప్రజలను నిర్వాసితులు చేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్మికులను, ఉద్యోగులను గెంటివేస్తున్నారు. మూత పడిన ప్రభుత్వ పరిశ్రమలను తెరవడం లేదు. నిరుద్యోగులకు, ఉద్యోగాలు, ఉపాధి హామి అవకాశాలు కల్పించడం లేదు. బడా కంపెనీలను పెద్ద ఎత్తున ఆహ్వానిస్తూ చేతి వృతులను ధ్వంసం చేస్తున్నారు. పోలీసులకు సూపర్ అధికారాలు కట్టబెట్టి రాష్ట్రాన్ని పోలీసు రాజ్యంగా మారుస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రజా సంఘాలను చట్టవిరుద్ధంగా నిషేదిస్తున్నారు. అప్రజా స్వామికంగా సచివాలయాన్ని కూల్చివేస్తున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలన్నింటికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై, సంస్థలపై ప్రభుత్వ కిరాయి సాయుధ బలగాల ద్వారా, కాషాయి. మూకల ద్వారా కౄరమైన దాడులకు పాల్పడుతున్నారు.

గత 12 యేండ్లుగా ప్రపంచ సంక్షోభం కొనసాగుతూ అది మరింత తీవ్రతరం అవుతుండడంతో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర మాంద్యాన్ని ఎదుర్కొంటుంది. దీనితో పేదరికం, ఆకలి చావులు నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు అసలు విషయాన్ని కప్పిపుచ్చడానికి పేదరికాన్ని నిర్మూలిస్తామంటూ బూటకపు పథకాలను బూర్జువా మీడియా ద్వారా ఎడతెరిపి లేకుండా గోబెల్స్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

నేడు భారత దేశంలో అర్థ- భూస్వామ్య అర్థవలస వ్యవస్థలో బ్రాహ్మణీయ హిందూత్వం విడదీయరాని విధంగా పెనవేసుకొంది. సామ్రాజ్యవాదులు వారి తొత్తులు భూస్వామ్య, బడా పెట్టుబడిదారుల పునాదులపై ఈ సామాజిక, ఆర్థిక వ్యవస్థ నిర్మితమై వుంది. కనుక వాళ్ళ ప్రయోజనాల కోసం దోపిడీ పాలక ప్రభుత్వాలు అమలు పరుస్తున్న విధానాలే పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న అసమానతలకు, వైరుధ్యాలకు, కష్టాలకు, కన్నీలకు అసలు కారణం.దీర్ఘకాలిక సాయుధ పోరాటం ద్వారా ఈ వ్యవస్థను ధ్వంసం చేయకుండా మన సమస్యలన్నింటికి మరో మార్గం లేదని ప్రపంచ చరిత్ర రుజువు చేసింది.

దీర్ఘకాలిక ప్రజా యుద్ధానికి మార్గదర్శకత్వం వహిస్తున్న సీపీఐ (మావోయిస్టు) పార్టీని 2022 వరకు నిర్మూలించాలనే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు మోదీ, అమిత్‌షా ముఠా నాయకత్వంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిఘాతుక వ్యూహాత్మక సమాధాన్ దాడిని రోజురోజుకు తీవ్రతరం చేస్తున్నారు. ఈ దాడిని ఓడించడం విప్లవ ప్రజల, ప్రజాస్వామిక శక్తుల, నిజమైన దేశ భక్తుల ముందున్న తక్షణ కర్తవ్యం. తెలంగాణలో మావోయిస్టు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకోవడం అత్యంత అవశ్యకమైనది. దోపిడీ వర్గాలను రక్షిస్తున్న పోలీసులకు ఎంగిలి మెతుకులకు ఆశపడి ఇన్‌ఫార్మర్లుగా మారకుండా ప్రజా యుద్ధంలో క్రియాశీలంగా పాల్గొనాలని ప్రజలను కోరుచున్నాం.

అమరులను స్మరించుకోవడమంటే వారి దృఢ సంకల్పాన్ని, అంకితభావాలను, ఆదర్శాలను, కమ్యూనిస్టు విలువలను పునికి పుచ్చుకొని వాళ్ళ కన్న కలలను, ఆశయాలను నిజం చేయడానికి దీర్ఘకాలిక సాయుధ పోరాటంలో భాగస్వాములై నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేసి ప్రజల రాజ్యాధికారాన్ని నెలకొల్పడం ఇదే అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి.

- ☞ **అమర వీరులకు విప్లవ జోహార్లు. అమరుల ఆశయాలను కొనసాగిద్దాం.**
- ☞ **క్రియాశీలంగా గెరిల్లా యుద్ధంలో పాల్గొందాం. శత్రువు వ్యూహాత్మక సమాధాన్ దాడిని ఓడిద్దాం.**
- ☞ **బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని అన్ని రంగాలలోనూ ఎదుర్కొందాం. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**
- ☞ **వర్ధిల్లాలి. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిలాలి. నూతనప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి.**

**విప్లవాభినందనాలతో**

**తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**అధికార ప్రతినిధి జగన్**